మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# భక్తులతో పులకించిన శ్రీరామకొండ దివ్య క్షేత్రం

- శ్రీరాముని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ
- శ్రీరాముని దర్శనానికి బారులు తీరిన భక్తజనం



శ్రీరాముని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మహిమాన్వితమైన శ్రీరామకొండ దివ్య క్షేత్రం ఆదివారం అమావాస్య నాడు భక్తులతో పులకించిపోయింది. శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. శ్రీరామకొండ దివ్య క్షేత్రంలో గల కోనేరులో భక్తులు స్నానమాచరించి శ్రీరాముని దర్శించుకునిమొక్కులు చెల్లించుకున్నారు.వేలాదిగా తరలివచ్చిన భక్తజనంతో శ్రీరామ కొండ దివ్య క్షేత్రం భక్త జనసంద్రంతో పులకించిపోయింది. రమణీయమైన రామకొండ దివ్య క్షేత్రంలో శ్రీరాముని దర్శించుకున్న అనంతరం భక్తులు ఇంటికి వెళ్లే క్రమంలో శ్రీరామకొండ దివ్య క్షేత్రంలో వెలసిన వనమూలికలను ఇంటికి తీసుకెళ్లారు. శ్రీరామ కొండలో వెలసిన వనమూలికలను ఆదివారం అమావాస్య నాడు అనాదికాల నుంచి ఇంటికి తీసుకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తుందని భక్తులు చెప్తుంటారు. పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ శ్రీరాముని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్. రవీందర్ రెడ్డి తమ పార్టీ నాయకులతో కలిసి శ్రీరాముని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం శ్రీరామకొండ దిగువ భాగంలో నవోదయ విద్యా సంస్థల అధినేత ఎస్.రవీందర్ రెడ్డి అంబలి,పులిహోరను భక్తులకు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పులిహోరను భక్తులకు పంపిణీ చేశారు.మండల కేంద్రమైన కోయిలకొండకు చెందిన సిరాజుద్దీన్ భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త తారక్ చంద్ర చల్లచల్లటి మంచినీటిని భక్తులకు అందించారు.



సభకు తరలివెళ్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు

# బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు, ఏప్రిల్27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో రైతాంగానికి పెద్ద పీట వేసి రైతుబంధు, రైతు చనిపోతే రైతు కుటుంబానికి అండగా నిలిచేందుకు రైతు భీమా అందించరాని బిఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని స్థితిలో ఉండి అక్రమ కేసులు బనాయిస్తూ ఎక్కడికక్కడ ప్రజా గొంతును నొక్కేటటువంటి ప్రయత్నం చేస్తూ రైతులను ఆగం పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటే నోటిఫికేషన్‌తో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. నేటికీ కూడా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చినటువంటి ఉద్యోగాలకు సర్టిఫికెట్ ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలు సంతోషంగా లేరని, వరంగల్‌లో నిర్వహించే సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తుందని ఆయన అన్నారు.

అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తి మీ అందరి ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అయిన కచ్చితంగా నేను ఈ నియోజకవర్గాన్ని, నాగర్‌కర్నూల్ జిల్లా రూపురేఖలు మారుస్తానంటే నిజంగానే లక్ష్యం... ఉందో ఏమో అని చిన్న వయసులో అవకాశం వచ్చిందని ప్రజలు భావిస్తే అందరినీ నట్టేట ముంచి ఇతర దేశాలకు, ఢిల్లీకి పోతున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ ప్రసంగము ఏ రకంగా ఉండబోతుందని ప్రపంచంలో ఉన్నటువంటి తెలంగాణ వాదులందరు ఎదురు చూస్తున్నారని, సభలో రాష్ట్ర ప్రజల అభివృద్ధిపై, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ ఢంకా మోగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తారని ఆయన తెలిపారు.అనంతరం బిఆర్ఎస్ నాయకులు వరంగల్‌లో నిర్వహించే సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వేనేపల్లి గణేష్‌రావు, నాయకులు ఎల్లాగౌడ్, డిండి, బాలస్వామి గౌడ్,పుల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి,సాయిలు, శ్రీశైలం, మురళి, జైపాల్‌రెడ్డి, దేవేందర్, శివకుమార్, సుమన్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రాజ్యాంగ ఫలాలను సామాన్యులకు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని బెక్కర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశం గడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్ర మండల నాయకులు గ్రామంలోని కార్యకర్తలతో కలిసి అక్కడి నుంచి గ్రామంలో ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జరగని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. అదే విధంగా పేదలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న రాష్ట్రం దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు దళపతి గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీసబాల్‌రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ,భరత్‌రెడ్డి, బండి సుదర్శన్, గ్రామస్తులు నారాయణరెడ్డి, కృష్ణరెడ్డి, అర్జున్,శివారెడ్డి, భగవంతు, వెంకట్‌రెడ్డి, పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సంవిధాన్ యాత్ర



సంవిధాన్ యాత్ర చేపట్టిన దృశ్యం

**నవాబుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరస నగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఆదివారం నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కొల్లగుట్ట తండా లింగంపల్లి కిషన్‌గూడా, గుబడ్ గుచ్చ తాండ, ఆర్సి పూర్, ఊరంచుతాండలోకి రేవు ఇప్పటూర్, కరూర్, మల్లారెడ్డి పల్లె, దొడ్డిపల్లి కూతురు వరకు సాగిన యాత్ర విజయవంతంగా గ్రామాల కార్యకర్తలతో కలిసి పెద్దఎత్తున పాదయాత్ర తీయడంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో చేసిన ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది నైతిక విలువలు, దేశ భద్రత ప్రజల హక్కులను కల్పించేలా నిర్మించిందని దాని అవమానించేలా మాట్లాడడం సబబు కాదని దేనికి ఉండేవిలువ దానికి ఉంటుంది. అంతేకానీ ఒక వర్గాన్ని తక్కువ చూపి మరో వర్గాన్ని ఎక్కువగా చూడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పనిచేసిన అది ప్రజలకు రాష్ట్రానికి ఉపయోగపడేదిగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు కూచూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకురుమన్న కొండకు పోటెత్తిన భక్తజనం



శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు.ఆదివారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటో, కాలినడకన శ్రీ కురుమూర్తిస్వామి కొండకు ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు కొండ దిగువన భక్తులు వేచి ఉండేందుకు షామియానాలను ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి కొండ దిగువన నుంచి ప్రధాన మెట్ల మార్గం ద్వారా క్యూలైన్లో స్వామివారి ప్రధానాలయంకు భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కురుమూర్తి వాసగోవిందా..గోవిందా నామస్మరణతో శ్రీకురుమతి గిరులుపులకరించాయి. భక్తులకు అధికధరలకు టెంకాయలను విక్రయిస్తున్నారు.రెండు టెంకాయలకు రూ.60 రూపాయల చొప్పున గుత్తేదారుతీసుకుంటున్నారు.దీనిపై దేవస్థానఅధికారులుదృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలి

-రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి



కట్టా సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**వంగూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అన్ని గ్రామాలలో విజయం సాధించి సత్తా చాటాలని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. వంగూరు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని, పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓట్లు వేయాలని ఉత్సాహంతో ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని ముందుకు వస్తున్నారని, ప్రతి గ్రామంలో కార్యకర్తలు పోటీ చేసి గెలుపొందాలని ఆయన సూచించారు. మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 12 తులాల బంగారం చోరీ

- జడ్చర్లలోని అశోక్‌నగర్‌లో ఘటన



బీరువాలో వస్తువులు చిందరవందరగా పడి ఉన్న దృశ్యం

**జడ్చర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** తాళం వేసిన ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లోని 12 తులాల బంగారు నగలను అపహరణ చేసిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గల అశోక్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల పట్టణానికి చెందిన శ్రీనివాస మూర్తి డీఎంహెచ్ఓ ఆఫీస్‌లో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తమ కూతురు నాగపూర్‌లోని ఓ కంపెనీలో ఉద్యోగం రావడంతో తమ కూతురికి ఉద్యోగరీత్యా నాగపూర్ పంపేందుకు ట్రావెలింగ్ బస్సు వద్దకు వెళ్లి సెండాఫ్ ఇచ్చేందుకు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాత్రి 7 గంటలకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. కూతురికి సెండాఫ్ ఇచ్చి రాత్రి 12:30 గంటల సమయానికి ఇంటికి వచ్చి చూడగా తాళం వేసిన ఇంటికి తాళాలు విరగొట్టి ఇంటి పరిసరాల్లో మిర్పొడి చల్లి ఉంది. ఈ విషయాన్ని గమనించిన శ్రీనివాసమూర్తి వెంటనే 100కి డయల్ చేయగా ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా ఇంటిలోని బీరువా తాళాలు విరగొట్టి బీరువాలోని12 తులాల బంగారు నగలను దొంగిలించినట్లు గుర్తించా రు.ఈ ఘటన పై ఫిర్యాదు అందుకున్న జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఘటనా స్థలా నికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీంను రప్పించి చోరీకి పాల్పడిన వారి ఆధారాల కొరకు అన్వే షణ చేపట్టారు.కాగా రాత్రి 7గంటల వరకు ఇంట్లోనే ఉండి ఏడు గంటల తర్వాత హైదరాబాద్‌కు వెళ్లి కూతురికి సెండాఫ్ ఇచ్చి వచ్చేలోగానే విరగ్గొట్టి చోరీ జరగడంతో కాలనీవాసులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. పట్టణ పోలీసులు ఉన్న సిబ్బందితో నిరంతరం రాత్రి వేళలో గస్తీ కాస్తున్న కూడా జడ్చర్ల పట్టణంలో నిరంతరం చోరీలు జరుగుతుండడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్లరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించడం వల్ల ప్రభుత్వం రూ.500 ప్రోత్సహకాన్ని అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో సాగుకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా రైతులు నష్టపోతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి , మాజీ కోఆప్షన్ నెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎముక రవి, కుమ్మరి బాలకృష్ణ, తాడేం పుల్లయ్య, శ్రీహరి, కుమ్మరి సాయిబాబు, కృష్ణారెడ్డి, డొక్కుబాలరాజు, దారపాండు, చిక్కొండ మల్లయ్య, పి.శ్రీశైలం, టి.నరసింహ, డొక్కు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లారీల కొరత..

- కల్లాలలో ధాన్యం బస్తాలు..
- అకాల వర్షాలతో రైతన్న కష్టాలు



వరిధాన్యం బస్తాలపై కవర్లు కప్పిన దృశ్యం



వరిధాన్యం కుప్పలపై నిలిచిన నీటిని తొలగిస్తున్న రైతులు

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రైతన్న పండించిన వరి ధాన్యాన్ని కల్లాలలోకి తీసుకువచ్చి వారం రోజులపాటు ఎండకు అరబెట్టి తూకాలు పూర్త య్యాక ధాన్యం బస్తాలు తరలించేందుకు లారీల కొరత కారణంగా కల్లాలలో వరి ధాన్యం బస్తాలు ఉండిపోయాయి. అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతన్న కల్లాలలో ఉన్న ధాన్యంపై కవర్లు కప్పిన వర్షం నీరు నిలిచిపోవడంతో ఆ నీటిని తొలగించేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నాడు. ఈనెల 16న మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికీ మూడు లారీలలో 3500 ధాన్యం బస్తాలను తరలించారు. ఇప్పటికీ వెయ్యి ధాన్యం బస్తాలు కల్లాలలోనే ఉంచడంతో అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచే అవకాశం ఉందని రైతన్నలు తెలిపారు.లారీల కొరత కారణంగానే కల్లాలలో 1000 బస్తాలు ఉంచామని ఏపిఎం విష్ణు చారి తెలిపారు. లారీల కొరత సమస్యను జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని సోమ వారం లారీలు రాగానే ధాన్యం బస్తాలను తరలిస్తామని ఆయన తెలిపారు.

# ప్రశాంతంగా మాడల్ పాఠశాల ప్రవేశ పరీక్షలు



పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులు

**వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని పాఠశాల ప్రిన్సిపాల్ సిఎస్.శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10:00 నుండి 12 గంటల వరకు నిర్వహించామని, 100 సీట్ల భర్తీకి గాను ప్రవేశ పరీక్షకు 222ధరఖాస్తులు వచ్చాయని, 159 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు 196 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 141 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డిఓ లక్ష్మయ్య ఉన్నారు.

# మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్




ర్యాలీలో పాల్గొన్న ఒబేదుల్లా కొత్వాల్

# ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**మానవపాడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులతో ఆయా ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. పంట పొలాల్లో ఉన్న పొగాకు, అలాగే కల్లాల్లో ఉన్న మిర్చిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బలమైన ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అయితే పగలంతా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు ఈ వర్షం ఉపశమనాన్ని ఇచ్చింది.



మానవపాడు మండల కేంద్రంలో కురుస్తున్న వర్షం

## నిజాయితీని చాటుకున్న కండక్టర్




బస్సులో వదిలిపెట్టిన వస్తువులను ప్యాసింజర్ అనిల్ కుమార్‌కు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** అచ్చంపేట డిపోకు చెందిన టిజిఆర్‌టిసి బస్ కందుకూరు నుంచి హైదరాబాద్ ప్రయాణించిన అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు తన విలువైన వస్తువులతో కూడిన బ్యాగును సిబిఎస్ బస్టాండ్ వద్ద అప్రమత్తత లోపం వల్ల కోల్పోయాడు. అయితే టిజి 31టి 6762 నంబరు గల బస్సు కండక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు (బాడ్జ్ నెంబర్ 151385) తన నీతి, నిష్ఠలను చూపిస్తూ ఆ బ్యాగును గుర్తించి సంబంధిత అధికారులకు అప్పగించారు. బ్యాగ్‌లో సుమారు 140 గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి, రూ.14,900 నగదు, బట్టలు ఇతర ముఖ్యమైన ధ్రువపత్రాలు ఉండగా, కండక్టర్ వాటిని వెంటనే ఎంజిబిఎస్ బస్ స్టేషన్ మేనేజర్ కు అందించారు. అదే సమయంలో డ్యూటీలో ఉన్న అచ్చంపేట పాయింట్ కంట్రోల్ అధికారిగా కొత్తపల్లి రమేష్‌రెడ్డి బస్సులో ఉన్న బ్యాగును స్వీకరించి మరింత జాగ్రత్తగా స్టేషన్ మేనేజర్‌కు అప్పగించారు. బస్సులో తన బ్యాగును వదిలిపెట్టి వెళ్లిన ప్యాసింజర్ అనిల్ కుమార్ అచ్చంపేట ఆర్టసి డిఎంను సంప్రదించారు. వెంటనే డిఎం ఇచ్చిన సమాచారం మేరకు ఎంజిబిఎస్‌కి చేరుకొని తన వస్తువులను చెక్ చేసి చేసుకున్నారు, తమ బ్యాగును సురక్షితంగా తిరిగి అందించిన కండక్టర్ వెంకటేశ్వర్లును, ఆర్‌టిసి అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. కండక్టర్ చర్యను ప్రశంసిస్తూ, ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచే సంఘటనగా పలువురు అభివర్ణించారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

**మల్దకల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయం భు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని న్యాయ మూర్తికి అందజేశారు. ఈసందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు వారికి వివరించారు. కూకట్పల్లి నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయిన ప్రధాన న్యాయమూర్తి మొదటిసారి దేవాలయానికి రావడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్వారి అరవిందరావు, సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని న్యాయమూర్తికి అందిస్తున్న దృశ్యం

## మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి : టియుసిఐ




మేడే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కార్మిక వర్గం పోరాడి సాధించిన 44కార్మిక చట్టాలలో మార్పులు తెస్తున్న కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా 139వ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని టియుసిఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో 139వ మేడే పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజేషన్‌కు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ సామాజిక భద్రతకై, జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై, పిఎఫ్,ఈఎస్ఐ, సంక్షేమ బోర్డులకై కార్మికవర్గం పోరాడాలని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదలకై వాడవాడల్లో పల్లెల్లో, పట్టణాలలో, కర్మాగారలలో మే1న 139వ మేడే జెండాను ఎగురావేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న, జిల్లా నాయకులు ఏ.కొండన్న, అడివన్న, కోళ్ల అంజన్న, వెంకటేష్ గౌడ్, రాజు, కే.చంద్రన్న, పెంటన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు సన్మానం

**గద్వాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఉర్దూ భవన్, షాది ఖాన నందు గద్వాల నుండి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, అయన సతీమణి బండ్ల జ్యోతిలు టీకా వేసి, శాలువా, పూల మాలతో సన్మానం చేశారు. ప్రభుత్వం తరఫున టీకాలు వేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమెహన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతులు హజ్ యాత్రకు వెళ్తున్న 37 మందికి యాత్రికులకు టీకా వేసి,శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులు నలభై ఒక్క రోజుల పాటు అల్లా ప్రార్ధన మందిరంలో మీరు చేసే ప్రార్థనలు దేశం, తెలంగాణరాష్ట్రం గద్వాల నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలనిప్రార్థించాలాన్నారు. రైతులకు సకాలంలో వర్షాలు పడి, రైతుల గురించి వివిధ వ్యాపార సంస్థల అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖ,సంతోషాలతో,అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకోవాలని సూచనలు చేశారు. హజ్‌యాత్రకు క్షేమంగా వెళ్లి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ దేవుడిఆశీస్సులతో హజ్‌యాత్రను పూర్తిచేసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు సత్యారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్‌మురళి, నాయకులు షుకుర్, ముబీన్, చంద్రశేఖర్‌రెడ్డి,రిజ్వాన్ చంద్రశేఖర్,షాషా,రామాంజనేయులు,దౌలన్న,నాగేంద్ర యాదవ్, రహెమన్,వైద్యాధికారులు,మైనార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఐడి కార్డుల పంపిణీ

**పెబ్బేరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ మాట్లాడుతూ సభ్యత్వం నమోదులో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో పెబ్బేరు మండలనికి మొదటి స్థానంలో అవార్డు రావడం జరిగింది. నమోదులో చురుకుగా పాలొగొన్న వాకిటి బాలరాజు కు సన్మానం చేయడం జరిగింది. హైద్రాబాద్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులు వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి,2024-2026 సంవత్సరాల కాలానికి చెందిన టిడిపి లామినేటెట్ సభ్యత్వ కార్డులను, ఆదివారం పెబ్బేరు మండలం స్థానిక సంబంధిత మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, గ్రామ/వార్డ్ అధ్యక్ష కార్యదర్శులకు అందచేసారు. పోలింగ్ బూత్ ల వారిగా సభ్యత్వ కార్డు పంపిణి చేస్తాం, సభ్యత్వం నమోదుచేసుకున్న ప్రతి ఒక్కరికీ సభ్యత్వ కార్డ్ రెండు మూడు రోజుల్లో అదేవిధంగా పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా బూత్ సాధికార కమిటీలను కూడా సాధ్యమైనంత త్వరలో నియమించాలని తెలుగుదేశం పెబ్బేరు మండలం నాయకులు వాకిటి బాలరాజు, కే.రాఘవేందర్ గౌడ్, శ్రీహరి తిరుమలేష్, ఎమ్. ఏ.జానీ, రాయల్ టైలర్ ఖాయుమ్, జావిధ్ అఖిల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి రామన్న గౌడ్

# వరంగల్ సభకు కదిలిన గులాబీ దండు

-భూత్పూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** వరంగల్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ(సిల్వర్ జూబ్లీ)వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం భూత్పూర్‌తో పాటు ఇతర మండలాల నుంచిబీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. తొలుత మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి భూత్పూర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వరం గల్ సభకు తరలి వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. భూత్పూర్ జాతీయ రహదారి-44 చౌరస్తా గులాబీమయమైంది. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ తమ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలు,నాయకులకిచ్చే సందేశం వినాలని వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,నాయకులు తరలివచ్చారని, నియో జకవర్గం నుంచి మూడేసి వేలు తరలించే టార్గెట్ కాగా,అంతకు మించి ఐదు వేల మంది కార్యకర్తలు,నాయకులు,అభిమానుల స్వచ్ఛ ందంగా వాహనాలలో తరలివచ్చారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పదహా రు నెలల పాలనతో ప్రజలు విసిగారని,కేసీఆర్ మీద ప్రేమ, అభి మానం తెలంగాణ ప్రజల్లో నిండా ఉందని అన్నారు.వరంగల్ సభకు దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట,అడ్డాకుల,మూసాపేట, భూత్పూర్ మండల నుంచి వేలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆలతో పాటు వరంగల్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన వారిలో భూత్పూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహిమూద్, అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి,ఆల శ్రీకాంత్‌రెడ్డి,మనెమోని సత్యనారాయణ,సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి మొల్గర నర్సింహులుగౌడ్,గద్దం యాదయ్య,మొహ్మద్ సాధిక్, మొహ్మద్ అహ్మద్,గద్దం ప్రేమ్‌కుమార్,ఆకుల వెంకటయ్య,మేకల సత్యనారాయణ,కరివెన బాల్‌రెడ్డి,మొల్గర శేఖర్‌గౌడ్,గద్దం రాములు,వడ్లబ్రహ్మాయ్య,మండి ఆటో వెంకటయ్య,శ్రీశైలం, మొహ్మద్ షాకీర్,మొహ్మద్ యాసిన్,మూష సాయిలు,మూష బాలస్వామి, బోల వెంకట్రాములు,గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,రాము రాథోడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్,రమేష్‌చందర్, యాదిరెడ్డి,ఆగిరి సత్యం తదితరులు ఉన్నారు.భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో పార్టీ దిమ్మెలనేర్పాటు చేసి పార్టీ జెండాలనావిష్కరించారు.మండలంలోని తాటిపర్తి, అన్నాసాగర్, పోతులమడుగు,వెల్కిచర్ల,మొల్గర,మద్దిగట్ల,కరివెన,కొత్తూర్,హస్నాపూర్,శేర్పల్లిలలోస్థానిక నాయకులుపార్టీజెండాలను ఆవిష్కరించారు.





వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆల

# విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

● మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**గద్వాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టంతో కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సూచనలు చేశారు. ఎస్ఆర్ విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో ఎంపీ డికె. అరుణ పాల్గొన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పుడూరు రోడ్డు వీరా పురం గ్రామ సమీపం లో ఉన్న ఎస్ ఆర్ విద్యానికేతన్ స్కూల్ 6 వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ హాజరయ్యారు. ఎంపీ డీకే అరుణకు స్కూల్ యాజమాన్యం శ్రీకాంత్ జోషి, కుర్వరాముడు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డికె.అరుణ మాట్లాడుతూ విద్యార్థులపూర్తి బాధ్యత ఉపాధ్యాయులపై వేయకుండా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలని అన్నారు. జిల్లాలోనే మొట్ట మొదటి సీబీఎస్ఈ స్కూల్ స్థాపించారని విద్యార్థులకు చదువుతో పాటు, క్రిడలు తదితర అన్ని రంగాల్లో నైపుణ్యత పొందే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో చిన్న వయసు నుంచి ప్రతి ఒక్క విద్యార్థిఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగేల తీర్చి దిద్దాలని కోరారు. నిబద్ధత సమయ పాలన పాటిస్తేనే నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్,కృష్ణంరాజు, రఘుగౌడు మాలిం ఇసాక్,అత్తవూరు రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్ విద్యానికేతన్ వార్షికోత్సవంలో విద్యాజ్యోతి వెలిగిస్తున్న ఎంపీ డీకే అరుణ, హాజరైన ఉపాధ్యాయులు, ప్రజలు

ఉచిత వైద్య శిబిరాలతో

# పేద ప్రజల ఆరోగ్యానికి మేలు

● శాంతినగర్ సీఐ టాటాబాబు

**మానవపాడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలునిర్వహించడం వల్ల నిరుపేద ప్రజల ఆరోగ్యానికి భరోసా మేలు జరుగుతుందని శాంతినగర్ సిఐ టాటాబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నూల్ పట్టణంలో ఉన్నటువంటి కామాక్షి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం, మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా సీఐ టాటా బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు రోగాలతో బాధపడుతున్న మహిళలకు, చిన్నారులకు ,ప్రముఖ వైద్యుల బృందం ఆధ్వర్యంలో పలు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నివసించే పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు మెరుగైన వైద్య సేవలకునోచుకోరని పట్టణాలకు వెళ్లిహాస్పిటల్లో చూపించు కునేందుకు ఆర్థిక స్తోమత కూడా ఉండదని అలాంటి నిరుపేద కుటుంబాలకు మా హాస్పిటల్ వైద్య బృందం ద్వారా చేతనైన సహాయం చేస్తూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతృప్తినిచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జోగులాంబగద్వాల జిల్లా ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షుడు హుస్సేన్ , పరమేష్ నాయుడు, శ్రీకాంత్ రెడ్డి భాస్కర్ రెడ్డి,చోటా తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం




సిఐతో గ్రామ పెద్దలు, డాక్టర్ బృందం

## ఆది బసవన్న ఆలయంలో అన్నదానం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా సూర్యవంశం సురేష్ ల్యాబ్ టెక్నీషియన్ అన్నదానం చేయడం జరిగింది. అలాగే ప్రతి అమావాస్య రోజు భక్తులు ఆది బసవేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం చేస్తుంటారు. ఎవరైనా భక్తులు ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేసే కార్యక్రమం ఉంటుంది. కాబట్టి అన్నదాన కార్యక్రమం చేయవచ్చును. కార్యక్రమంలో ఆది బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ ఉమ్మడి మండల నాయకులు

**కృష్ణ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని కొత్తపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు సోమప్ప గౌడ్ నివాసంలో ఉమ్మడి మండల బిజెపి సీనియర్ యువ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్,మాగనూర్ మండల మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, క్రిష్ణ మరియు మాగనూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, ప్రధాన కార్యదర్శి నారాయణ బట్, కొత్తపల్లి మాజీ సర్పంచ్లు తిమ్మప్ప, ఆంజప్ప గౌడ్, సిద్దప్ప గౌడ్, డా. క్రిష్ణయ్య, రవి,కంద్రాయ తిప్పన్న,చరణ్ బాబు, బూత్ అధ్యక్షులు బంగి అశోక్, భీమప్ప బీజేవైఎం, నాయకులు శంకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసీ లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం గద్వాల మండల పరిధిలోని గోను పాడు గ్రామానికి చెందిన రాధికకు, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ఓసీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా గద్వాల మండలం పరిధిలోని గోను పాడు గ్రామానికి చెందిన ఆంజనేయులుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ఓసీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు నజీర్ అహ్మద్, మోబిన్, రిజ్వాన్, రామాంజనేయులు,నాగేంద్ర యాదవ్, దౌలన్న, రెహమాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**మల్దకల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మల్దకల్ మండలంలోని పెద్దపల్లి పావనం పల్లి గ్రామాల మధ్య శివారులో శనివారం అందాజా మధ్యాహ్నం 3 నుండి 4 గంటల సమయంలో కోళ్ళ ఫారం కు అందుబాటులో గుర్తుతెలియని వ్యక్తి వయసు (38) సంవత్సరాలు ఈ యొక్క చనిపోయిన విషయాన్ని స్థానికులు గుర్తించి మల్దకల్ ఎస్.ఐ.నందీకర్ కు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే మల్దకల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తమై గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు, అదేవిధంగా చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే మల్దకల్ ఎస్సై నంధీకర్ సెల్ నెంబర్ 8712670295 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## కేంద్రం నిర్ణయం హర్షణీయం

◆ మహిళా సాధికారత కమిటీ సభ్యురాలిగా ఎంపీ డీకే అరుణమ్మ
◆ నియామకంపై అభినందనలు తెలిపిన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** జాతీయ మహిళా సాధికారత కమిటీ సభ్యురాలిగా పాలమూరు ఎంపీ డీకే అరుణను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి.సాహితీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎంపవర్ కమిటీ అఫ్ విమెన్ సభ్యురాలిగా నియామకం కావడంతో ఎంపీ అరుణమ్మకు మహిళా మోర్చా తరఫున శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 30 మంది సభ్యులతో కూడిన కమిటీలో ఎంపీకి అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. అరుణమ్మ సీనియారిటీకి సముచిత స్థానం లభించిందని, కీలక బాధ్యతలు అప్పజెప్పిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని మోడీకి మహిళా మోర్చాజిల్లా శాఖ తరఫున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి వైపు నడిపించిన జెండా బిఆర్ఎస్

◆ బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి
◆ రజతోత్సవ సభకు తరలిన పార్టీ శ్రేణులు




జెండా ఎగురవేస్తున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** స్వరాష్ట్ర సాధన కోసమే ఏర్పడి, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి వైపు నడిపించిన జెండా బిఆర్ఎస్ అని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగాకౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.అనంతరం వరంగల్‌లో జరుగుతున్న బిఆర్ఎస్ రజోత్సవ సభకు పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. కుమారస్వామి శ్రీనివాస్ యాదవ్, గడ్డిరాజు, గోపాల్ రెడ్డి, ప్రవీణ్,ప్రసాద్, శ్రీను,నారాయణ,రవికాంత్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
◆ తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్




ర్యాలీలో పాల్గొన్న ఒబేదుల్లా కొత్వాల్

**మహబూ'బ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్27 ప్రభాతవార్త:** అఖిలభారత శాంతి సంగిభావ సంఘం(ఎఐపిఎస్‌ఓ) ఆధ్వర్యంలో జమ్ము కశ్మీర్, పహల్గామ్ పర్యాటకుల మీద ఉగ్రవాద దాడికి నిరసనగా ఆశ్రునివాళులు అర్పిద్దాం, సామ్రాజ్యవాద్యం, ఉగ్రవాదం, మతోన్మాదం లేని ప్రపంచాన్ని స్వప్నిద్దాం అనే అంశంపై మహబూబనగర్ జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిజిఎంఎఫ్‌సి చైర్మన్, ఎఐసిఎస్‌ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒబేదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక గొడవలకు, సమస్యలకు గాంధీయ మార్గంలోనో, మావో మార్గంలోనూ వెళ్ళే వాళ్ళం...కానీ ప్రస్తుత ప్రపంచంలో యావత్ భారతదేశం ఒక్కసారిగా ఈ పహల్గాం ఉగ్ర దాడికి ఉలిక్కిపడింది. టూరిస్ట్‌లను మతం పేరు చెప్పి చంపడం దారుణం అన్నారు.యావత్ ప్రపంచం దిన్ని ఖండించిందన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకుని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎఐపిఎస్‌ఓ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమస్య పరిష్కార దిశగా, ప్రపంచ శాంతి స్థాపనకు పనిచేసే సంఘము ఉన్నారు. సమాజాన్ని విడదీయాలని ఆలోచనలు చేసే ఉగ్రవాదులను కట్టడిచేయాలన్నారు. టెర్రరిస్ట్ విముక్త భారత్ దిశగా పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమానంతరం ఎఐపిఎస్‌ఓ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న సభాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, ఎఐపిఎస్‌ఓ జిల్లాఅధ్యక్షులుఖలీల్,మహమ్మద్‌హనీఫ్, ఫయాజ్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

◆ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



దరఖాస్తులు స్వీకరిస్తున్న ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీలో భాగంగా ఆదివారం వార్డ్ నెంబర్ 37లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకోసం అర్హులైన వారినిఎంపిక చేసారు. లక్ష్మణ్ యాదవ్ మహబూబ్ నగర్ జిల్లా ముడా చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్,వార్డ్ ఆఫీసర్, ఆర్‌పిలు, నాయకులు రాజు మామ,శ్రీను,సతీష్, ఖదీర్, నాచ శ్రీనివాస్ యాదవ్,శామ్యూల్ దాసరి, చక్రధర్, పులిజాల రవి కిరణ్, ఖాజా,షబ్బీర్,అంజి పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

**నవాబుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సకలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన హరిజన మాల్కమ్మ ఆదివారం బాత్రూంలో స్నానం చేస్తుండగా షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న బీరువాలో సామాన్లు, వస్తువులు, తినుబండరాలు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. ఇంతకుముందు గతేడాది భర్త చనిపోవడంతో బీమా డబ్బులు రెండు లక్షల వరకు ఇంటిలోనే నగదును పెట్టుకొని ఉండగా అవి కూడా కాలిపోయినట్టు సమాచారం. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## భారత రాజ్యాంగం పట్ల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ..సంవిధాన్ యాత్ర

**నవాబుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఆదివారం నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కొల్లగుట్ట తండా లింగంపల్లి కిషన్‌గూడా, గుబడ్ గుచ్చ తాండ, ఆర్సిపూర్, ఊరంచు తాండలోకి రేవు ఇప్పటూర్, కరూర్, మల్లారెడ్డి పల్లె, దొడ్డిపల్లి కూతురు వరకు సాగిన యాత్ర విజయవంతంగా గ్రామాల కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున పాదయాత్ర తీయడంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో చేసిన ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది నైతిక విలువలు,దేశభద్రత ప్రజల హక్కులను కల్పించేలా నిర్మించిందని దాని అవమానించేలా మాట్లాడడం సబబు కాదని దేనికి ఉండేవిలువ దానికి ఉంటుంది. అంతేకానీ ఒక వర్గాన్ని తక్కువ చూపి మరో వర్గాన్ని ఎక్కువగా చూడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పనిచేసిన అది ప్రజలకు రాష్ట్రానికి ఉపయోగపడేదిగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు కూచూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుల ఉదార స్వభావం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వంగూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఒకే తరగతి గదిలో కలిసి చదువుకొని ఎన్నో మరువు రాని జ్ఞాపకాలు, గురువుల ఆశీర్వాదంతో ముందుకు సాగిన స్నేహితులలో ఒకరు తమలో లేరనే విషయాన్నీ జీర్ణించుకోలేని స్నేహితులు తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. వంగూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో 2003 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య మరణించడనే విషయం తెలుసుకున్న తోటి స్నేహితులువారి కుటుంబాన్ని పరామర్శించి మిత్రుడికి నివాళులర్పించారు. స్నేహితుడి కుటుంబానికి అండగా రూ.55 వేల రూపాయలతో పాటు 50 కేజీల బియ్యంను సోమవారం నిర్వహించే దశదినకర్మ కార్యక్రమానికి సరిపడా సరుకులను స్నేహితుడి భార్య వసంతకు తోటి స్నేహితులు అందించి వారి ఉదరా స్వభావన్నీ చాటుకున్నారు.

## పిడుగుపాటుకు 15 పొట్టేలు మృతి



**మల్దకల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం నుండి బురెడ్డిపల్లి వైపు వెళ్లే రోడ్డు మార్గం లో బొట్లమారి తిప్ప దగ్గరలోని ఓ రైతు పొలంలో ఆలూరు బుడ్డన్న కు సంబంధించి 15 పొట్టేలు మేత మేస్తుండగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున పిడుగు(ఉరుము) పడటంతో 15 పొట్టేలు మృత్యువాత పడ్డాయి. దీనికి సంబంధించి రైతు ఆలూరు బుడ్డన్న కన్నీటి పర్యంతంతో మీడియాకు తెలుపుతూ.... ప్రకృతి వైపరీత్య ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంలో పిడుగుపాటుకు 15 పొట్టేలు మృత్యువాత పడ్డాయని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. వీటి విలువ ఒక్కో పొట్టేలుకు సంబంధించి 20,000 ఉండగా మొత్తానికి కలిపి 3లక్షల విలువ ఉంటుందని తెలిపారు.

## పిడుగు పాటుకు ఎద్దు మృతి

**మల్దకల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీవర్షానికి మల్దకల్ గ్రామానికి చెందిన పుర్ర తిమ్మప్ప ఎద్దు ఉరుము పడి చనిపోవడం జరిగింది.

## వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**కృష్ణ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఆదివారం కురిసినటువంటి అకాల వర్షాలకు వరి రైతులు తీవ్ర నష్టానికి గురి కావడం జరిగినది. మొత్తం నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాలలో ఆరకేసుకున్న వరి ధాన్యం పూర్తిగా తడిచిపోయి, రైతులు తీవ్ర నష్టపోయారు. దీనికి కారణం ప్రభుత్వం సకాలంలో రైతుల నుండి వరి కొనుగోలు చేయకపోవడమేనని కే ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. తడిసినటువంటి దాన్యాన్ని ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతులను ఆదుకోవాలని, లేనియెడల రైతుల పక్షాన కుల నిర్మూలన పోరాట సమితి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కాంటా చేయకపోవడంతో
### రైతులకు తప్పని వర్షం కష్టాలు

**పెబ్బేరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు ధాన్యం పోసిపది రోజులు గడుస్తున్న కాంటా చేయకపోవడంతో రైతులు నానా తంటాలు పడుతూ ఇబ్బందుల పాలవుతున్నారు. ఆదివారం పడిన వర్షంనికి, గాలి వల్ల నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని త్వరగా కాంటచేసి రైతులకుఇబ్బందులు పడకుండాచూడాలని పలువురురైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.



పది రోజులుగా రైతులు అరబెడుతున్న వరి ధాన్యం

## వడగండ్ల వానతో రైతు గోస

**మాగనూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదివారం కురిసినటువంటి అకాల వర్షాలకు రైతులు పండించినటువంటి వరి ధాన్యం మొత్తం తడిసి పోయాయి. వడగండ్ల వాన కురవడంతో దండు విజయకుమార్ ఎద్దు మృతి చెందింది. అదేవిధంగా రైతులు తమ పండించినటువంటి పంటలు తడిసి పోవడంతో ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి తప్పకుండా ఈ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.









వడగండ్ల వానతో తడిసిన ధాన్యం
మృతి చెందిన ఎద్దు

# వరంగల్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

◆ పల్లె పల్లెనా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ◆ బీఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేసిన బిఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం







**మహబూబ్‌నగర్/జడ్చర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వరంగల్లో ఆదివారం బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు జడ్చర్ల నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతిష్టాత్మకంగా భారీ ఎత్తున రజతోత్సవ సభకు ఏర్పాట్లు చేయడంతో జడ్చర్ల టౌన్ మండలం నుండి 68 వాహనాల నుండి దాదాపు 1160 మంది కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య మాట్లాడుతూ స్వరాష్ట్ర ఆకాంక్ష కోసమే పుట్టి రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ వన్‌గా ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కే దక్కుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు పరచడంలో విఫలం అయిందని ఆరోపించారు. ప్రజలు రైతులు ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని తెలిపారు. చలో వరంగల్ సభకు తరలిన వారిలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్ ఉమాశంకర్‌గౌడ్ ,దేవా ,నాయకులు పాలాది రామ్మోహన్, ఏమో, వీరేష్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**బిజినపల్లి, ఏప్రిల్27 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం పులేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిలక్ష్యాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తి చేసుకుని తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులు గడ్డు రోజులేనని పేర్కొన్నారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఏర్పడ్డ బీఆర్ఎస్ గడిచిన 25 సంవత్సరాలు తెలంగాణ సాధన, అభివృద్ధి లక్ష్యంగా పని చేసిందని అన్నారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతపదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఎదిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. అనంతరం ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు ఉద్యమకారులు రజతోత్సవవేడుకల్లో పాల్గొనేందుకు వాహనాల్లో వరంగల్ బయలుదేరి వెళ్లారు.

**ఇటిక్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో 25 ఏళ్ల అది చూస్తావా బహిరంగ సభ నిర్వహిస్తుండగా పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆదేశాలతో అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి వాహనాలలో పెద్దసంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధమవగా అందులో భాగంగా ఇటిక్యాల మండల పరిధిలోని జింకలపల్లి స్టేజిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక నాయకులు చంద్రహాస్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మునగాల, గార్లపాడు గ్రామాల నాయకులతో కలిసి వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీచుపల్లి పుణ్యక్షేత్రంలోగల ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకొని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ సభకువాహనాలను జెండాఊపి ప్రారంభించారు. వరంగల్ సభకు తరలి వెళ్లిన వారిలో వడ్డేపల్లి సూరి, చంద్రహాస్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కిషోర్, నారాయణనాయుడు, సుదర్శన్ రెడ్డి, వెంకట్రామయ్యశెట్టి, రఘురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులుతదితర నాయకులు కార్యకర్తలు వాహనాలలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

**ఉప్పునుంతల, ఏప్రిల్27 ప్రభాతవార్త:** 25వ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం వరంగల్‌లో జరిగిన సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలనుంచి ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వరంగల్ లో జరుగు సభకు తరలి వెళ్లారు. మండల నాయకులతో పాటు పార్టీ గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ శ్రేణులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మహిళలు తరలి వెళ్లారు.

**కోయిలకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలం నుంచి పెద్ద ఎత్తున వరంగల్ మహాసభకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కదిలి వెళ్లారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ మాట్లాడుతూ మండలం నుంచి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బస్సులలో, కార్లలో వరంగల్ సభకు బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

**మానవపాడు, ఏప్రిల్27 ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పురస్కరించుకుని భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అలంపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ముందుగా భారీ కాన్వాయ్‌తో ఎమ్మెల్యే విజయుడుఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ప్రముఖ బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పిలుపుతో భారీగా తరలిన నాయకులు కార్యకర్తలు..** బిఆర్ఎస్ రజోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు పిలుపుతో అలంపూర్ మొదలుకొని అయిజ వరకు వివిధ గ్రామాల్లోని పార్టీ శ్రేణులు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, వాహనాలకు పార్టీ స్టిక్కర్లు, జెండాలు కట్టుకొని సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. దీంతో అలంపూర్ చౌరస్తా మొదలుకొని ప్రముఖ దేవస్థానం బీచుపల్లి ఆలయం వరకు రోడ్లన్నీ గులాబీమయమయ్యాయి. అయిజ, అలంపూర్, వడ్డేపల్లి, రాజోలి, మానవపాడు, ఉండవల్లి, ఇటిక్యాల, మండలాల నుంచి భారీ కాన్వాయ్‌తో నాయకులు బయలుదేరి వెళ్లారు. బిఆర్ఎస్ అధినేత అధినేత కేసిఆర్ ప్రసంగం వినేందుకు ఆయన అభిమానులు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని వెళ్లారు. సభకు తరలిన వెళ్ళిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పుల్లూరు రఘురెడ్డి, స్నేహ శ్రీధర్ రెడ్డి, షేక్‌పల్లి రవీందర్‌రెడ్డి, కిశోర్ ,భరత్ కుమార్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరామయ్య శెట్టి, సత్యారెడ్డి, గజేందర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల నుండి టిఆర్ఎస్ సభకు 500 మంది పార్టీ కార్యకర్తలు ఆదివారం తరలి వెళ్ళినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జరుగు గులాబీ జాతర మహాసభకు వీపనగండ్ల మండలం నుండి దాదాపు 500 మందికి పైగా తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు. మండలం నుండి నాలుగు బస్సులు 15 తుపానులు జనాలు తరలి వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ గులాబీ జాతర సభ రాష్ట్రంలో ఒక ప్రత్యేక పరిస్థితుల్లో నిర్వహించడం జరుగుతుందని దీనికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగట్టే అందుకోసం ఈ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కన్నా ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. ఈ సభకు తరలి వెళ్ళిన నాయకులు మాజీ కలవరల్ల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, వీపనగండ్ల టిఆర్ఎస్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మెంబర్ మాజీ చేపల సాయిబాబు ,ఏటూరి కురుమయ్య ,ముంత శివ ,యాదవ మధుగని ,వీరబాబు, వేణుమాధవరెడ్డి ,సంగినేనిపల్లి ,రంగవరం ,యాదవ స్వామి తదితర కార్యకర్తలు ఈ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

**అలంపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఆదివారం వరంగల్ లోని ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ సభకు పట్టణ, మండల పరిధిలోని దాదాపు 100వాహనాలను టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వెంకటరమణ శెట్టి, మండల నాయకులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలను సభకు తరలించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో, అలంపూర్ మండలం నుండి పెద్ద ఎత్తునకార్యకర్తలను సభకు తరలించడంజరిగిందని తెలిపారు. వరంగల్లో జరుగుతున్న సభకు అలంపూర్ నుండి బయలుదేరిన వాహనాలకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు టిఆర్ఎస్ జండా ఊపి సభకు తరలించారని అలంపూర్ టౌన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటరామయ్య శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు మాట్లాడుతూ, రావడానికి కెసిఆర్ కృషి ఎంతో ఆమోగమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గండీడ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు గండీడ్ మండలం నుండి ఆదివారం భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు బయలుదేరారు. సభకు బయలుదేరే వాహనాలను నంచర్ల ఎక్స్ రోడ్లో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పెంట్యానాయక్‌లు జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ 25 వ వసంతాల పండుగలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పాల్గొంటున్నందున నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రామాలనుండి ప్రజలు స్వచ్ఛందంగాసభకు భారీ ఎత్తున తరలి వెళున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపైవిసుకు చెందిన ప్రజలు మళ్ళీ కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. ఈ క్షణంలో ఎన్నికల వచ్చిన రాష్ట్రంలో టిఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందని మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని వారి జోష్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమక్షంలో ఓరుగల్లు సమీపంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు రాజాపూర్ మండల కేంద్రం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రాజాపూర్ ముఖ్య కూడలి నుండి భారీ ఎత్తున వాహనాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. అనంతరం పార్టీ శ్రేణులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వాహనాలను జండా ఊపి వరంగల్ రజతోత్సవ సభకు తరలించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ముందుకు కదిలి తమ సత్తా చాటుతామన్నారు. వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ధ్యాప విజితారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టరాంరెడ్డి, నాయకులు వెంకటయ్య గౌడ్, చంద్రమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గుత్తి వెంకటయ్య, పర్వతాలు, రాధాకిషన్‌గౌడ్, నిరంజన్, లింగం ముదిరాజ్, జోగయ్య,ఆనంద్, యాదగిరి, ప్రసాద్, గోకమల్ల రాజు, పాంపూరి రాఘవేందర్‌రెడ్డి, రాజు, శేఖర్, శ్రీను, అంజయ్య, పాండుతో పాటు తదితరులు తరలి వెళ్లారు.

**గద్వాల టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జరుగుతున్న రజతోత్సవ మహా సభకు గద్వాల గులాబీ దండు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్ళారు. గద్వాల నియోజక వర్గం నుండి వివిధ మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్‌తో వరంగల్ కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ నందు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. అనంతరం, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ధరూర్ రోడ్డు నోబెల్ స్కూల్ నుంచి భారీ కాన్వాయ్‌తో కృష్ణవేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని మహాత్మ గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి, వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు సమయానికి చేరుకుని సభ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో అందరూ క్షేమంగా వారి వారి గమ్య స్థానాలకు చేరుకోవాలని వారు సూచించారు. వరంగల్ రజోత్సవ మహాసభకు దాదాపు 200 వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

























వరంగల్ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**మక్తల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే అధికారం అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్‌లో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మక్తల్ మండలంలోని గుడిగండ్ల వద్ద ఆదివారం బిఆర్ఎస్ జెండాను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పి.నరసింహ గౌడ్, కే.రాజేష్ గౌడ్, నాయకులు రాజుల ఆశిరెడ్డి, జుట్ల చిన్న హనుమంతు, నర్సిరెడ్డి, బండారి ఆనంద్, గుడిగండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక దోపిడీని ప్రభుత్వాలు అరికట్టాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. రామస్వామి



**మొయినాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : దేశంలో జరగుతున్న ఆర్థిక దోపిడిని కేంద్ర రాష్ట్ర ప్రభూత్వాలు అరికట్టాలని, నిత్యవసర ధరలను తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, చేవెళ్ళ నియోజకవర్గం ఇన్చార్జ్ కె. రామస్వామి డిమాండ్ చేశారు, ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటిలోని పెద్దమంగళారంలో గ్రామా కార్యాదర్శి అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జీ కెరె. రామస్వామి హాజరై మాట్లాడుతూ దేశంలో ఆర్ధిక దోపిడి జరుగుతుందని గుప్పెడు మనుషుల దగ్గర 75 శాతం సంపద, కేవలం కొంత మందిచేతులోనే ఉందని, దేశంలో ఉన్న సంపద అంతా పూర్తిగా ప్రజలకు చెందాలని కాని కేంద్రంలో మోడి వచ్చిన తర్వాత అదాని, అంబానీల ఆస్తులు వేల కోట్లు పెరిగాయని దేశంలో ఉన్న పేదల బతుకులు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని సామాన్యుడు ఈ దేశంలో బ్రతకడం అరణ్యరోదన అయిందన్నారు, తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి నిత్యవస సరుకుల పై ధరలను తగ్గించేంత వరకు పోరాటం చేయాలని అన్నారు, పెద్దమంగళారం గ్రామ శాఖను నూతనంగా ఏకగ్రీవ తీర్మాణం జరిగింది, ఈ కార్యాక్రమంలో సిపిఐ మండల కార్యాదర్శి కె. శ్రీనివాస్, ఎఐటియూసి జిల్లా కార్యాదర్శి వద్ల సత్యనారయణ, పెద్దమంగళారం నూతన గ్రామాశాఖ కమిటిని కార్యాదర్శి మల్లేష్, రాములు, కిష్టయ్య, కమిటి సభ్యులు మాధవి, అనురాధ, దర్శన్, సిద్దయ్య, చంద్రకళ, యాదగిరి, లక్ష్మి, సురేష్, దనుంజయ్, షాహదాభి,లను సభ్యులు, తధితరులు పాల్గోన్నారు,

## కాంగ్రెస్ వీడి కారెక్కిన మాజీ వార్డు సభ్యుడు



: చేగూర్లో బిఆర్ఎస్ పార్టీలో చేరిన రవి గౌడ్ వి

**నందిగామ ఏప్రిల్ 27 ప్రభాతవార్త**:నందిగామ మండలం చేగూరు తాజా మాజీ వార్డు సభ్యుడు లంకెపోతుల రవిగౌడ్ ఆదివారం కాంగ్రెస్ వీడి కారెక్కారు. వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లే ముందు ఆయన చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళపల్లి విఠల్ సమక్షంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ గులాబీ కండువా వేసి రవి గౌడ్ ను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరంగల్ రజతోత్సవ సభకు బయలుదేరి వెళ్లారు

## ప్రభుత్వ పథకాలనుతెలియజేయండి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఏప్రిల్ 27)** : బీజేపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుర్మయ్య, రఘు గౌడ్, ప్రశాంత్ గౌడ్, శివశంకర్, వినోద్ నాయక్, పసుల ప్రశాంత్, విఠ్యాల నర్సింహ్మా, విష్ణు, పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడానికే బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### ...మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్

**పెద్దేముల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పదేళ్ళు మోసం చేసిందే కాకా ఇప్పుడు రజతోత్సవ సభతో మరోసారి బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకుసిద్దమవుతోందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూంఇండ్లు, రుణమాఫీ, దళితబందు తదితర విషయాలలో బిఆర్ఎస్‌పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణఆస్థులను అమ్ముకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ధరణి పేరుతో అమాయక ప్రజలను మోసం చేసికల్వకుంట్ల ఫ్యామిలి కోట్లాది ఆస్థులను సంపాదించుకున్నారని ఆరోపించారు. ఆదివారం నాడు నిర్వహించిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు స్పందన కరువైందనిఅన్నారు. తాండూరు ప్రాంతం నుంచి అంతంత మాత్రమే జనాలు తరలివెళ్ళారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ దశల వారిగా నెరవేరుస్తు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుందని గుర్తుచేశారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అభివృద్ధి, సంక్షేమమే సిఎం రేవంత్ సర్కార్ ప్రధాన లక్ష్యమని స్పష్టంచేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన మరో పదేళ్ళు కాంగ్రెస్ అధికారంలో ఉండడం ఖాయమని
ధీమా వ్యక్తంచేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

అలియాబాద్‌లోని కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-9185 పదవతరగతి నాటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. నాటి విద్యార్థులు అంతా ఒకే వేధిక మీదకు చేరి నాటి జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకున్నారు. నాటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల తీరుపై చర్చించుకున్నారు. ముందుగా నాటి గురువులను అనుబంధాలను పంచుకున్నారు. సుమారు 40సంవత్సరాలకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనిలో పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారులు ఎండి అఫ్జల్‌ఖాన్‌తో పాటు పూర్వ విద్యార్థులు బాల్‌శెట్టి, ఎం.లక్ష్మినారాయణ,జి.ఎల్లయ్య, బాల్‌రాం, వీరారెడ్డి, నాగరాజు, దిలీప్‌కుమార్, నర్సింగ్‌రావు, ప్రద్యుమ్నరెడ్డి, కట్ట బాలకృష్ణ, శ్రీనివాస్, రమాదేవి, పర్విన్, శోభారాణి, మహేశ్, రమేశ్, నర్సింహ్మారెడ్డి, టి.నారాయణ, వెంకట్ పలువురు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌కాలనీకి అభివృద్ధి నిధులు

**ఆమనగల్లు, ఏప్రిల్27, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకాంత్‌కాలనీలో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరయినట్లు కేఎన్ఆర్ సేవాదళ్ ప్రతినిధి, కాలనీవాసుడు నాగిళ్ళ వెంకటేశ్ తెలిపారు. మంజూరయిన నిధులతో సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాల్వలు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో నాగిళ్ల వెంకటేశ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా నిధుల ప్రోసీడింగ్ పత్రాలను అందుకున్నారు. కాగా శ్రీకాంత్‌కాలనీలో అభివృద్ధి క్రింద సీసీ రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణాల ఆవశ్యకత గురించి వెంకటేశ్ గత కొంతకాలంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళుతూ సమస్యను వివరిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించడంతో శ్రీకాంత్‌కాలనీవాసులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోపాటు నాగిళ్ళ వెంకటేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రారంభమవుతాయని నాగిళ్ళ వెంకటేశ్ తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే బిఆర్ఎస్ 25 ఏళ్ల విజయ యాత్ర



బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తున్న నాయకులు



కొర్రెములలో పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరి వెళ్లిన కార్యకర్తలు



రజతోత్సవసభకు బయలుదేరి వెళ్తున్న నాయకులు.



వరంగల్ సభకు తరలివెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొత్తూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

కాలగర్భంలో మరుగుపడిన పార్టీలకు భిన్నంగా బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో నిలిచింది. ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే నిలిచిందని పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం కొత్తూర్ మున్సిపాలిటీలో బాతుక దేవేందర్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ పార్టీ గులాబి జెండా ఎగురవేసి అభివాదం తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి వరంగల్ సభకు ర్యాలీగా బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఏ రాజకీయ లబ్ది కోసం నిర్వహిస్తున్న సభ కాదు, బీఆర్ఎస్ పార్టీ స్థాపనకు 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ విజయయాత్రను ప్రజలతో పంచుకోవడం కోసం ఈ సభ ఏర్పాటు చేయబడిందన్నారు. అలాగే దేశ చరిత్రలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడి కాలగర్భంలో అంతరించి పోయయన్నారు. కానీ బీఆర్ఎస్ మాత్రం ప్రజల మద్దతుతో గర్వంగా నిలబడి ప్రజాసంక్షేమానికి అంకితమైందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాదారం నరసింహాగౌడ్, సోమ్లానాయక్, బ్యాగరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగాగళ్ల శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల లక్ష్మయ్య, జనార్ధరెడ్డి, సత్యం, రాజశేఖర్, రవినాయక్, శ్రీనుచారి, రాఘవేందర్‌యాదవ్,జంగాగళ్ల ప్రవీణ్, బాలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**ఘట్‌కేసర్ రూరల్..**

**ఘట్‌కేసర్‌రూరల్, ఏప్రిల్ 27, ప్రభాత వార్త**: వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ వీ ం టి ం గ్ క ం

కేసీఆర్ కృషి ఉందని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలల్లో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని కాల రాసిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ సాగనంపే ప్రయత్నంలోని భాగమే రజతోత్సవం అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా కేసీఆర్ వైపే చూస్తున్నారని, ప్రజలు పెద్ద దిక్కును దూరం చేసుకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఈ రజతోత్సవ సభతో ఆత్మీయంగా దగ్గరవుతారని అన్నారు. రజతోత్సవ సభకు పిట్టలగూడెం నుండి జనం భారీగా తరలి వెళ్లారు.

వరంగల్‌కు కదిలిన గులాబీ దండు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో తరలిన గులాబీ శ్రేణులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:** వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. వరంగల్ ఎల్కుర్తిలో నిర్వహించిన సభకు నియోజకవర్గం నుండి 60 ప్రత్యేక బస్సులు, 310 కార్లలో తరలివెళ్లినట్లు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఊహించని స్థాయిలో స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, కేసీఆర్ అభిమానులు, సభకు తరలి రావడం సంతోషకరమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుండి కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారని, రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మరోమారు నిలిపే విధంగా నిలుస్తుందని అన్నారు.

**షాద్‌నగర్‌లో..**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 27** :

### పూడూరులో తరలివెళ్లిన పూడూరు బిఆర్ఎస్ శ్రేణులు

**పూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : భారతరాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పూడూరు మండలంనుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి.పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపు మేరకు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో వాహనాలు భారీఎత్తున తరలిరాగా,మండల పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీజెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం నేటి బిఆర్ఎస్(నాటి టిఆర్ఎస్)పార్టీని కెసిఆర్ స్థాపించి 25సంవత్సరాలు పూర్తి అయ్యిందని వివరించారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన ఉధ్యమంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెసిఆర్ అద్వర్యంలో ప్రజాసంక్షేమంకోసం మిషన్‌భగీరథ,మిషన్‌కాకతీయ,రైతుబంధు,రైతుభీమా,రుణమాఫీ,తదితర సంక్షేమపథకాలన ప్రవేశపెట్టారని వివరించారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ విజయఢంకా మ్రోగించడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోమాజీఎంపిపి పూడుగుర్తి మల్లేశం,మాజీ సర్పంచ్ బుచ్చన్న యాదవ్, మండల పార్టీ నాయకులుదేవనోనిగూడెంవెంకటయ్య,రాయిస్ అహ్మద్‌ఖాన్, సతీష్ పంతులు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

### వరంగల్ సభకు తరలివెళ్లిన గులాబి శ్రేణులు



పార్టీజెండాను ఆవిష్కరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్‌రెడ్డి లు







ఎ ో చ ా ం ొ ం

మున్సిపల్ నుండి పెద్దఎత్తున ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి నారపల్లిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి సభకు బయలుదేరి వెళ్లారు. సభకు తరలిన ముఖ్యుల్లో ఆపార్టీ నాయకులు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ, పాండు, అయోధ్య, ఎం. నరేందర్‌రెడ్డి, కొర్రెములలో పార్టీ నాయకులు యెరుకల దుర్గారాజు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, అన్నోజిగూడ నుండి మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి,సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంనంపేట్ నుండి నర్రీ కాశయ్య. రాజేశ్ తదితరులున్నారు.

**నందిగామలో..**

**నందిగామ ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ తెలంగాణ గతిని మార్చేస్తుందని నందిగామ బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ వార్డు సభ్యుడు గంగిశెట్టి చెన్నయ్య జోష్యం చెప్పారు. ఆదివారం ఆయన నందిగామ వార్త అప్డేట్ తో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలోనే రజోత్సవ సభ నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీగా తెలంగాణ ప్రజల కష్టాలను కడ తేర్చేందుకు రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ, సకల జనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో గులాజీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందని, స్వరాష్ట్రంలో కేసీఆర్ పాలనలో అభివృద్ధిలోనే రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని అన్నారు. కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని, లక్ష్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్లు వంటి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ఎప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను చూసే ఏకైక పార్టీ గులాబీ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ రతతోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, రజతోత్సవాన్ని తెలంగాన ప్రజలుపండగలా భావిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే వరంగల్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుండి వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్తున్నారన్నారు. సభకు వెళ్తున్న వాహనాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.

..మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన వైనం **శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** :వరంగల్‌లో జరిగిన బిఆర్ఎస్ రజితోత్సవసభకు గులాబి శ్రేణులు శామీర్‌పేట ఉమ్మడి మండలం నుంచి భారీ సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించటంతో గులాబిశ్రేణులంతా తరలివెళ్లారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. వరంగల్ సభకు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మాజీ ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, వి.హరిక మురళీగౌడ్, తూంకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, తూంకుంట మున్సిపాల్టీల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, జి.మల్లేశ్‌గౌడ్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు సభకు తరలివెళ్లారు. వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాలను పార్టీల అధ్యక్షులు ఆవిష్కరించి వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవసభకు తరలివెళ్లారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంతో గ్రామాల్లో మరో సారి గులాబి జెండాలు,కండువాలతో పార్టీ శ్రేణులు కనిపించటం, ఉత్సాహంగ వరంగల్‌సభకు తరలివెళ్లారు.

## పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిపై నిరసన ర్యాలీ




ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

**ఘట్‌కేసర్.ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని గురుకుల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం రాత్రి గురుకుల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను మతం అడిగి మరి కాల్చి చంపడం దారుణమని, కాల్పుల్లో గాయపడిన బాధితులు తొందరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి, జాతీయ పతాకాలను చేతబూని బస్‌టెర్మినల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను పట్టుకొని ఉరి శిక్ష వేయాలని కేంద్రం దేశంలో జరుగుతున్న తీవ్రవాద కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించి ఉగ్రవాదాన్ని అణచి వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మంగు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు గోదా సురేశ్‌యాదవ్, అంకం సురేశ్‌యాదవ్, కడప ఈశ్వర్, కె.బాబు, లక్ష్మినారాయణ, అక్తర్, రాము, బాలకృష్ణగౌడ్, రవికాంత్, హరిమోహన్‌రెడ్డి, వంశీకృష్ణ, గట్టయ్య, నరేశ్, శ్వేతారెడ్డి, బిందు, మంగు రాధిక, హరిబాబు, లక్ష్మి, లంబ అంజయ్యయాదవ్, సభాపతి, ప్రకాష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు

## దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల

**జంగప్యాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** దక్షి ణాది రాష్ట్రాల పైన కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ కుంట సిపిఐ శాఖ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దక్షి ణాది రాష్ట్రాలకు రావలసిన నిధులను నిర్మాణాలను అభివృద్ధి విషయంలో చిన్న చూపు చూడడం ఆర్థిక రాజకీయ సామాజిక పరంగా అన్నింటిలో వివక్ష చూపడం ఏమిటని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బిజెపి ఉత్తరాది రాష్ట్రాల పార్టీ అని వారి విధానాలతో దేశ ప్రజలకు అర్థమవుతున్నదని ఆయన తెలిపారు. దేశంలో ఉగ్రవాదులు చొరబడి 29 మంది అమాయక ప్రజలను ఉగ్రవాదులు మట్టు పెట్టడం దిగ్భ్రాంతిని కలిగించిందని ఇలాంటి ఉగ్రవాదాన్ని రాజకీయాలకు అతీతంగా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఎదిరించి ఉగ్రవాదాన్ని మట్టుపెట్టాలని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని ఎదిరించాల్సిన సమయంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకులు ఉగ్రవాద ఘటనను రాజకీయాలకు మలచి లబ్ధి పొందాలని చూడడం హేయమై నా చర్య అన్నారు.

రాజకీయాలను ఎన్నికలప్పుడే చూడాలి గానీ దేవుడిని మతాన్ని ఇలాంటి ఘటనలను రాజకీయాలకు కలిపి చూడడం దుర్మార్గం బాధాకరమన్నారు. కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి పార్టీ సభ్యుడు విధిగా పార్టీ జెండాను వాడవాడలా పల్లె పల్లెనా ఎగరవేసి కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు తెలిపే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు.శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ సిద్ధాంతాలను కమ్యూనిస్టు ఆశయాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం కార్యదర్శి కె రామస్వామి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, నాగర్ కుంట గ్రామ శాఖ కార్యదర్శిగా పి.శ్రీశైలం, సహాయ కార్యదర్శి మధుకుమార్, కమిటీ సభ్యులు జై, మల్లయ్య, రుక్కయ్య, షబ్బీర్, నారాయణ, కే.మురళి, రఘురాం, విటల్, నవీన్, ఆనందం, నర్సింలు, రమేష్,పాల్గొన్నారు.

## సొంతనిదులతో బోరు బావి

**నందిగామ ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** నందిగామ మండలం బండోని గూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తండాలో బండోని గూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య సొంత ఖర్చులతో బోరు బావి త్రవ్వించి మోటర్ బిగించారు. వేసేవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా బోరుబావి తవ్వించిన పసుల బుచ్చయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ తండవాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండోని గూడ గ్రామస్తులు, గిరిజన వాసులు తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ 01: బండోని గూడ తండాలో బోరుబావి తవ్వించిన కాంగ్రెస్ నేత పసుల బుచ్చయ్య తదితరులు

## ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 27 :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదరిగూడెం, కొందుర్గు, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలం, షాద్‌నగర్ పట్టణానికి చెందిన 30 మంది లబ్దిదారులకు దాదాపు రూ.13,37,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్దిదారులకు అందజేశారు.

## ఆమనగల్లు లారీ ఓనర్స్అసోషియేషన్ ఎన్నిక

**ఆమనగల్లు, ఏప్రిల్27, ప్రభాతవార్త:** ఆమనగల్లు లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోషియేషన్ నూతన అధ్యక్షుడిగా మేడిగడ్డ తండా మాజీ సర్పంచ్ గోపినాయక్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మార్కెట్ యార్డు ఆవరణలో అసోషియేషన్ సభ్యులు ప్రత్యేక సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన అధ్యక్షుడిగా గోపి నాయక్, ఉపాధ్యక్షులుగా జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా సలీం లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మల్లేష్,రామస్వామి, అమర్, జెజ్జాయిల తిరుపతయ్య, రాములు, నరసింహ, తిరుపతయ్య, బాలకిషన్ సింగ్, షేర్ ఖాన్ తదితరులు ఉన్నారు.